

# నవభూమి

## జిల్లా అనుబంధం

01 అక్టోబర్,2024 మంగళవారం పేజీలు:8

www.epaper.navabhoomi.in


### ఉద్యోగాలకు సంబంధించిన దరఖాస్తులు గిరిజన

# దర్బార్లో ఇవ్వొద్దు



**కొత్తగూడెం (భద్రాచలం) సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** ఉద్యోగాలకు సంబంధించిన దరఖాస్తులను గిరిజన దర్బార్లో అర్జీదారులు ఇవ్వకూడదని, జీవనోపాధి పెంపొందించుకోవడాని, స్వయం ఉపాధి పథకాలకు సంబంధించిన దరఖాస్తులను మాత్రమే గిరిజనులు అర్జీలు పెట్టుకోవాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి ,మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్ లో ఎక్కువ శాతం దరఖాస్తులు పోడు భూముల పట్టాల కొరకు, రైతుబంధు రుణాల కొరకు, మీసేవ కేంద్రాలు నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుట కొరకు, డైలీ వేజ్ వర్కర్ల జీతాలు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు కొరకు ,పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకొనుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి సబ్సిడీ రుణాల కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్లు పెట్టుకొని జీవించడానికి రుణ సౌకర్యం ఇప్పించుట కొరకు ,మరియు వ్యవసాయానికి సంబంధించి కరెంటు, మోటారు ,బోరు ఇప్పించుట కొరకు, అలాగే ట్రైకార్ ద్వారా సబ్సిడీ రుణాలు కొరకు, కొత్తగా చేపల సొసైటీలు ఏర్పాటు కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు పరిష్కరించుట కొరకు, గిరిజనులు దరఖాస్తులు సమర్పించారని అన్నారు. గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి ,అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించి, వారి జీవనోపాధికి తప్పకుండా కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో (జనరల్) డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్ సి ఓ గురుకులం నాగార్జున రావు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ డి సి రవీంద్రనాథ్,డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, హెచ్ ఎన్ టిసి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి నరేష్, ఏ సీఎంఓ రమణయ్య,మేనేజర్ ఆదినారాయణ, మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్, జేడీఎం హరికృష్ణ, ఐటీడీఏ లోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు చలపతిరావు, మమత, ముదిరాజ్, లింగా నాయక్, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ధరల మంట



**చర్ల సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రజలకు రాబోవు దసరా కానుకగా నిత్యవసర సరుకుల ధరలు బగ్గు మంటున్నాయి. దీనిపై పేద మధ్య తరగతుల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏం తినేటట్టు లేదు ఏం కొనేటట్టు లేదు అన్నట్టు ఉంది. దీనిపై తక్షణమే ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అధిక ధరలను నియంత్రించాలని, దసరా పండగను దృష్టిలో ఉంచుకొని పేద మధ్య తరగతి ప్రజలకు పండగ పూట నిత్యవసర సరుకులపై కాస్త ఊరట కల్పించాలని ఈ ప్రభుత్వాలను ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పండగ పూట చుట్టాలు ఇంటికి వస్తే ఏముంది పెట్టాలి. నూనె, బియ్యము, పప్పు, ఉప్పు, ఉల్లిపాయలు అన్ని రకాల కూరగాయల ధరలు రోజురోజుకి పోటీపడి ధరలు పెరుగుతున్నాయి. దసరా పండగ వస్తుంది, సరుకులు తెచ్చుకోవాలని ఆలోచిస్తున్నారా చుట్టాలు వస్తున్నారా? గారెలు బూరెలు వండి ఆతిథ్యం ఇద్దామనుకుంటున్నారా? భారీ ఆర్థిక అంచనాలు వేసుకుంటున్నారా? అయితే పప్పులో కాలేసినట్టే ఎందుకంటే ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు ఆలా ఉంది ప్రస్తుత పరిస్థితి. నిత్యావసర సరుకుల మీద సాకలిస్తున్నాయి కూరగాయలు నిత్యవసర సరుకులు ధరలు సామాన్యుల పై కడుపు కోత పెడుతున్నాయి ఇప్పటికే కూరగాయల ధరలు టమాటా 70 పచ్చిమిర్చి 80 ఉల్లిపాయ 60 చింతపండు 200 పప్పు 200 మంచు నూనె 140 కాటన్ ఆయిల్ 130 ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని వస్తువులకు ధరలు అంతకంతకు అధికంగా పెరుగు పోతున్నాయి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలు రెక్కాడితే గాని డొక్కాడదు వారికి రోజంతా కష్టపడితే వచ్చేది 300 ఒక్కరు పని చేస్తే ముగ్గురు నలుగురు తినే పరిస్థితి ఏర్పడింది సగటు పేదవాడు ఎలా మార్కెట్కు వెళ్లి 300 రూపాయలు తో కొనుగోలు చేస్తాడు. ఒకసారి ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాలని నిత్యవసర సరుకులు ధరలపై అధిక రేట్లను నియంతించాలని పేద మధ్య తరగతి ప్రజలుకు సరుకులపై కాస్త ఊరట కల్పించాలని కోరుతున్నారు



3

### కంప్యూటర్ పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

# సొంత గూటికి బాస శ్రీనివాస్

- ఎమ్మెల్యే కూనంనేని సమక్షంలో
- మాతృ పార్టీ సిపిఐ లో చేరిన
- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్
- సమస్యలు ఎక్కడుంటే ఎర్రజెండా అక్కడ ఉంటుంది
- అంతిమ విజయం కమ్యూనిస్టు పార్టీలదే

2



## కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

### జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన దీక్షిత, షర్మిల



**చింతకాని, నవ భూమి, సెప్టెంబర్ 30:** మండల పరిధిలో ని పందిళ్ళపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన దీక్షిత, షర్మిల జూనియర్ కబడి విభాగంలో జోనల్ స్థాయి నుంచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనారు. ఎనిమిదో తరగతి చదువుతున్న కేతవరపు దీక్షిత, ఏడో తరగతి చదువుతున్న వలబజ్జి షర్మిల జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి రామ్మోహన్ రావు పిఈటి కృష్ణారావులు అభినందించారు. ఈ నెల 31న ఖమ్మంలో జరగనున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో దీక్షిత, షర్మిల ఆడనున్నారు. ఎంపికైన విద్యార్థులను గ్రామ పెద్దలు ఇనుకుళ్ళ నాగసూరారెడ్డి, లింగం రాంబాబు అభినందనలు తెలియజేశారు.

## హెచ్ఎంను సన్మానిస్తున్న దృశ్యం

### ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ రావు సేవలు మరువలేనివి



**చింతకాని, నవభూమి ,సెప్టెంబర్ 30:** పందిళ్ళపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన రామ్మోహన్ రావు సేవలు మరువలేని గ్రామ పెద్దలు ఇనుకుళ్ళ నాగసూరారెడ్డి కొనియాడారు. సోమవారం పదవీ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ రావును పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడిగా రామ్మోహన్ రావు పాఠశాలలో క్రమశిక్షణ, పట్టుదల విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపారన్నారు. సెలవు రోజుల సైతం పదో తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆదర్శంగా నిలిచారన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య సత్సంబంధాలు నెలకొల్పి పాఠశాలలో క్రమశిక్షణ నెలకొల్పేందుకు కృషి చేశారని, వారు నిండా నూరేళ్ళ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబవుతున్న సెట్టింగ్

### పందిళ్ళపల్లిలో ముస్తాబవుతున్న సినీ సెట్టింగ్



**చింతకాని, నవభూమి, నవ భూమి సెప్టెంబర్ 30:** మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో ఖమ్మం -బోనకల్ ప్రధాన రహదారి పక్కన ముస్తాబవుతున్న సినీ సెట్టింగ్ చూపర్లను ఆకట్టుకుంటున్నది .గ్రామ పెద్దలు ఇనుకుళ్ళ నాగసూరారెడ్డి, కురుగుంట్ల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో వచ్చేనెల 3 నుండి 13 వరకు దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. రెండు లక్షల వ్యయంతో సినీ సెట్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నప్రసాదాలు భక్తులకు అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. నవరాత్రుల్లో ప్రతిరోజు ప్రత్యేకమైన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్నట్లు, నిత్యం, కోలాటం బతుకమ్మ సంబరాలు , నృత్యాలతో పాటు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు ఉత్సవ నిర్వహణ కమిటీ తెలియజేశారు.

# సొంత గూటికి బాస శ్రీనివాస్

- కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- ఎమ్మెల్యే కూనంనేని సమక్షంలో మాతృ పార్టీ సిపిఐలో చేరిన
- ఇల్లెందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్
- సమస్యలు ఎక్కడుంటే ఎర్రజెండా అక్కడ ఉంటుంది
- అంతిమ విజయం కమ్యూనిస్టు పార్టీలదే











**ఇల్లెందు టౌన్ సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** విద్యార్థి యువజన సంఘాల నుండి సుధీర్ఘ కాలం పాటు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పార్టీ లో పనిచేసిన సీనియర్ రాజకీయ నాయకులు, ఇల్లెందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్ సొంత గూటికి చేరారు. 2019 లో బిఆర్ఎస్ పార్టీ లో చేరిన బాస శ్రీనివాస్ తిరిగి ఆదివారం రాత్రి కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సమక్షంలో బాస శ్రీనివాస్ తిరిగి మాతృ పార్టీ సిపిఐ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఇల్లెందులో సింగరేణి మనుగడ కొనసాగించాలని, అందుకోసం ఉద్యమం సాగించాలని పిలుపునిచ్చారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఇల్లందు ఏజెన్సీ ప్రాంతాలకు తరలించాల్సిందేనని అన్నారు. సింగరేణి బొగ్గు వెలికితీత పనులను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తామంటే ఊరుకునే సమస్య లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధమై గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఆదివారం ఇల్లెందు పట్టణం నందు అయితే ఫంక్షన్ హాల్ లో సిపిఐ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా హాజరై మాట్లాడుతూ 140 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ సింగరేణి కి పుట్టినిల్లు అయిన ఇల్లందులో కేఓసి లాంటి చోట్ల ప్రైవేటు వ్యక్తులకు బొగ్గు వెలికితీత పనులు అప్పజెప్తామంటే ఊరుకునే సమస్య లేదని అన్నారు. ముమ్మాటికి బొగ్గు వెలికితీత పనులను సింగరేణి సంస్థ ద్వారానే జరగాలి, అదేవిధంగా ఈ ప్రాంతంలో మొదలైన సీతారామ ప్రాజెక్టు ఇక్కడ ఏజెన్సీ ప్రాంతాలకు నీళ్లు ఇవ్వకుండా దారి మళ్లించి తీసుకుపోవడం అన్యాయం, భారత కమ్యూనిస్టు పార్టీకి ఈ ప్రాంతంలో బలమైన చరిత్ర ఉందని కమ్యూనిస్టు పార్టీ గా మేము గెలవలేకున్నా గెలిపించే సత్తా మా దగ్గర ఉందని, రాబోయే కాలంలో ఓ బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతూ, పార్టీ నిర్మాణానికి బలమైన ప్రాంతాల్లో పోటీ చేయడం కోసం ముందుగానే సంసిద్ధమవుతున్నామని, అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా ఈ ప్రాంతంలో వార్డు కౌన్సిలర్లు సర్పంచు లను గెలిపించుకోవాల్సిన బాధ్యత పార్టీపై ఉందని, ప్రజలు కమ్యూనిస్టులను కోరుకుంటున్నారని, అదేవిధంగా డిసెంబర్ 26 తో వందో ఏట అడిగిడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ ఉత్సవాలను ఘనంగా జరపాలని వారు కోరారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు సమక్షంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాసరావు, ఎస్ ఎన్ పి సి డిపార్ట్మెంట్ నుండి, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు, మున్సిపల్ కార్మికులు, సివిల్ వర్కర్స్ తో కలుపుకొని 200 కుటుంబాలు సిపిఐ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారిని కండువా కప్పి సాధరంగా పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే సారయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏపూరి బ్రహ్మం, సిపిఐ జిల్లా



కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, సిపిఐ మండల పట్టణ కార్యదర్శులు బంధం నాగయ్య, ఉడుత ఐలయ్య, బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, 23వ వార్డు కౌన్సిలర్ రవీందర్, డాక్టర్ సుధాకర్, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛత వైపు అడుగు వేద్దాం

## జిల్లా పరిషత్ సిఈఓ చంద్రశేఖర్ పిలుపు




**గుండాల సెప్టెంబర్ 28 నవభూమి:** స్వచ్ఛత వైపు ప్రతి ఒక్కరు అడుగు వేయాలని జిల్లా పరిషత్ సీఈవో చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం గుండాల మండలంలో పర్యటించిన స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గుండాల గ్రామపంచాయతీ వారు ఏర్పాటు చేసిన. సత్యనారాయణ పూలతో ఏర్పాటుచేసిన పడవను గుండాల ఊర చెరువులో వదిలారు. అనంతరం గుండాల గ్రామపంచాయతీలో ఏ కోట్రిక్ ద్వారా నిర్మిస్తున్న గద్దెను పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి విద్యార్థుల్లో స్వచ్ఛత వల్ల జరిగే లాభాలు నష్టాలను వివరించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతపై పాదుకునేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఇందులో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించుకొని పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యకరమైన వాతావరణాన్ని రూపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి శ్యాంసుందర్ రెడ్డి, ఏపీ రవితేజ, ఉపాధిహామీ అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది నాగరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో - కుల మత రహిత సమాజంకై పోరాడుదాం

## పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్ప రాజేష్

**గుండాల సెప్టెంబర్ 30 నవభూమి:** మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుల నిర్మూలన సదస్సు లో బాగంగా సోమవారం గుండాల మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు భాస్కర్ అధ్యక్షతన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఇరప రాజేష్ హాజరై మాట్లాడుతూ కుల పీడనకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని, కుల మత భేదం లేని సమ సమాజం రావాలని, కులరక్కసిని కూలదోయాలని ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మేధావులు అనేకమంది మహాత్మ జ్యోతి బాపులే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో కుల రహిత సమాజం కోసం అనేక పోరాటాలు నిర్వహించారని, నేడు బిజెపి మోడీ ప్రభుత్వం మనువాదాన్ని పెంచి పోషించి ప్రజల మధ్యలో చిచ్చు పెడుతుందని, రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి కార్మికులను రైతులను కట్టు బానిసలుగా మార్చి వేస్తుందని అలాగే దేశంలోని యావత్సంపదను ఆదాని, అంబానీ లాంటి కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతుందని దుయ్యబట్టారు, ఈ కులమతాలకు మరియు కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిద్ధార్థ, సందీప్, నితిన్, సాప్న, దివ్య, అఖిల, ఆశన్య తదితరులు పాల్గొన్నారు.




### కంప్యూటర్ పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించేందుకు

# ఉపాధ్యాయులు కృషి చేయాలి

◆ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు









**పాల్వంచ సెప్టెంబర్ 30 నవభూమి (ప్రతినిధి):** కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసర మైన ప్రస్తుత తరుణంలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం మండల పరిధి లోని జగన్నాధపురం ఉన్నత పాఠశాలలో టీఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు అందించిన కంప్యూటర్ లను ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడు తూ టిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్వరావు అమెరికా లో ఉన్న పుట్టిన ప్రాంతం పై మమకారం తో అనేక సామాజిక సేవా కార్యక్రమం లు చెయ్యటం అభినందనీయ మన్నారు. పాల్వంచ లో గల డిగ్రీ కళాశాల కు సుమారు రూ. 30 లక్షల తో కంప్యూటర్ ల్యాబ్, జూనియర్ కళాశాల కు 10 కంప్యూటర్ లతో పాటు ల్యాబ్, కేపీ జగన్నాధపురం పాఠశాలకు ఆరు కంప్యూటర్ లతో పాటు లాబ్స్ ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. వనమా కాలనీ, హమాలీ కాలనీ లో మూడు లక్షల వ్యయం తో త్రాగు నీటి బోర్లు, ట్యాంక్స్ నిర్మాణం చేయటం అభినందినీయమన్నారు. పాఠశాలకు కావలసిన అన్ని వసతుల సమకూర్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా అయన హామీ ఇచ్చారు.విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులందరికీ మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కంప్యూటర్ విద్య ను ప్రారంభించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో క్వాలిపై టీచర్స్ ఉంటారని,వారిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాఠశాలకు కావలసిన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, దీనిలో భాగంగా జగన్నాధపురం పాఠశాలలో కూడా ప్రహరీ గోడ తో పాటు, పాడైపోయిన బిల్డింగులను రిపేరు, విద్యార్థులకు కావలసిన క్రీడ సామాగ్రి, ఇతర బోధన ఉపకరణాలను అందజేసేందుకు చర్యలు తీసుకుంటాన్నామన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాఠశాలకు సంబంధించిన కొన్ని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిని కూడా ఎమ్మెల్యే తో సంప్రదించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. టిఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్లు ఇచ్చిన వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు ముందుకు రావాలని అలాగే కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పిల్లలకు బాగా నేర్పించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర చారి, తాసిల్దార్ వివేక్, ఎంఈఓ శ్రీరామ్మూర్తి , ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, టీఎన్ఆర్ ట్రస్ట్ సభ్యులు నడిపెల్లి నవీన్, నరాటి ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, గ్రామస్తులు కొండం పుల్లయ్య, నరసింహారెడ్డి, కొండం వెంకన్న, గంధం నరసింహారావు, బాలాజీ, మాజీ సర్పంచ్ అనిత, షణ్ముఖ చారి, వీరభద్రం, మాలోతు సక్రు, అజ్మీర రమేష్, బాలినేని నాగేశ్వరావు, కామా చారి, జోషి తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థులందరూ ఉన్నతస్థాయికి చేరేలా ఉపాధ్యాయుల కృషి చేయాలి

**చర్ల సెప్టెంబర్ 30 నవభూమి (ప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఏజెన్సీలోని విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరూ ఉన్నత స్థాయికి చేరేలా ప్రతీ ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని మండల విద్యా శాఖాధికారి పి.వి.రమణ కోరారు. శనివారం తేగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కాంప్లెక్స్ ఉపాధ్యాయులసమావేశానికిహాజరైఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు అంకితభావం తో పని చేసి మండలానికి మంచి పేరు తీసుకు రావాలని పేర్కొన్నారు. సమయపాలన పాటించాలని, ఎఫ్ ఆర్ ఎస్ 100 శాతం నమోదు చేయలన్నారు. మధ్యాన్న భోజనం పర్యవేక్షణ చేస్తూ మెనూ సక్రమంగా అమలు జరిగేలా చూడాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఎఫ్ ఎల్ ఎన్ సమర్ధవంతంగా నిర్వయించాలని కోరారు. ఎంఈఓ కి ఘన సన్మానం నూతనంగా చర్ల మండల విద్యాధికారి గా బాధ్యతలు చేపట్టిన పీవీ రమణ ను తేగడ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కాంప్లెక్స్ హెచ్ ఎం మండల ఎఫ్ ఎల్ ఎం గా ఆయన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమం నందు సంఘాల బాధ్యులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు





## ఈసీలు లేక ఆగిపోయిన రుణమాఫీ




**గుండాల సెప్టెంబర్ 30 నవభూమి:** అన్ని మండలాల్లో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో లోన్ తీసుకున్న రైతులకు రుణమాఫీ ఆగిపోయింది. ఈసీ లు తేవాలని రైతులు నూ అదికారులు ఇబ్బంది పెడుతున్నారు. కొన్ని మండలాల్లో జిల్లాలోని రైతులకు ఈసీ లు రావడం లేదు. దీనితో రైతుల రుణమాఫీ ఆగిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణ మాఫీ సహకార బ్యాంకు వలన నీరు గారి పోతోందనీ రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చాలా వేళల్లో ఈ సంఖ్య ఉన్నది. దీనిపై రైతులు జిల్లా సహకార బ్యాంకు ఉన్నత అధికారులు కు తెలియజేసిన కూడా స్పందించకుండ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. జిల్లా సహకార బ్యాంకు అప్రజాస్వామిక ఆదేశాలు వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జిల్లా సహకార బ్యాంకు, ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకు కు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఈసీలు లేకుండ రుణ మాఫీ చేయాలని,రుణ మాఫీ డబ్బులు తక్షణమే రైతుల బ్యాంక్ ఖాతాల్లో వేయాలనీ రైతులు ప్రజలు కోరుతున్నారు.

## మొక్కజొన్న చేనుకు కంకులు రాలేదు



**గుండాల సెప్టెంబర్ 30 నవభూమి:** గుండాల మండలంలో మామకన్ను గ్రామానికి చెందిన మర్మం రమేష్ తన5ఎకరాల విస్తీర్ణంలో మొక్క జొన్న ఎన్ కే30వేశాడు. కర్ర ఎదిగిన కూడా కంకులు రాలేదు. మొక్కజొన్న చేను ఎండిపోతున్నకూడా కంకులు లేక వెలవెల బోతున్నది. దీనితో బాధిత రైతు ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. నాసిరకం విత్తనాల లేక నేల పోషక విలువలు పడిపోవడమా అనేది గుండాల వ్యవసాయ అధికారులు తేల్చి చెప్పాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. మొక్కజొన్న కంకులు రాక చేను ఎండీ పోయి మర్మం రమేష్ రైతు కు న్యాయం చేయాలని ప్రజలు రైతులు కోరుతున్నారు.

## మైనారిటీ గురుకుల సిబ్బంది వేతనాలు విడదల చెయ్యండి

### మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా



**పాల్వంచ సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** మైనారిటీ గురుకులాల్లో పని చేస్తున్న బోధన, బోధనేతర ఉద్యోగుల జీతాలను వెంటనే విడుదల చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 203 మైనారిటీ గురుకుల పాఠశాలలతో పాటు 203 మైనారిటీ గురుకుల కళాశాలలలో సుమారు నాలుగు వేల మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరికి గత రెండు నెలల నుండి జీతాలు విడుదల చేయలేదని, దీని కారణంగా ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, దసరా పండుగ సమీపిస్తున్నందున మైనారిటీ గురుకుల సిబ్బంది జీతాలను విడుదల చేయ్యాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయాన్ని మైనారిటీ గురుకుల కార్యదర్శితో పాటు ముఖ్యమంత్రికి లేఖ రాయటం జరిగిందని తెలిపారు.

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను

# ప్రజలు ప్రతిఘటించాలి

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కార్యదర్శి బానోత్ ఊక్లా




**పాల్వంచ సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను, హిందూ మతోన్మాదం, పాసిజం పేరుతో పెచ్చరిల్లుతున్న ప్రభుత్వ దివాళ కొరుతనాన్ని ప్రజలు ప్రతిఘటించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బానోత్ ఊక్లా పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధి లోని మల్లారం గ్రామం లో సుమారు 20 కుటుంబాలు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆవునూరి మధు వర్గం నుంచి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్దా చంద్రన్న పార్టీలోకి చేరిన సందర్భంగా మాడి సురేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బానోత్ ఊక్లా మాట్లాడుతూ గత 55 సంవత్సరాలుగా నమ్ముకున్న సిద్ధాంతాల కోసం, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలను కర్తవ్యంగా భావిస్తూ, కామ్రేడ్ సి పి రెడ్డి ఆలోచనల కనుగుణంగా నిర్మించుకున్న విప్లవోద్యమం ఏజెన్సీ ప్రాంతంలో వేలాది ఎకరాల భూములను సాధించి పెట్టడంలో న్యూడెమోక్రసీ పాత్ర ఎన్నటికీ మరువలేనిదన్నారు. ఆదివాసి, బడుగు, బలహీన వర్గాల కోసం, నిరంతరం వారి జీవన బతుకు దెరువు కోసం, వారి హక్కుల కోసం కొట్లాడే దానిలో తమ పార్టీ ముందంజలో ఉంటుందన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భూమి, భుక్తి, విముక్తి కోసం, వెట్టిచాకిరి రద్దు కోసం, కండమాన్ దోపిడీకి వ్యతిరేకంగా నాడు తెలంగాణ సాయుధ రైతాంగం పోరాటం దగ్గర నుంచి, కరీంనగర్ గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల వరకు ఎందరో వీరులు తమ అమూల్యమైన ప్రాణాలను పీడిత ప్రజల కోసం, తున ప్రాయంగా ధార పోసి త్యాగాలు చేసిన చరిత్ర న్యూడెమోక్రసీకి ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో కార్పొరేట్ సంస్థలు, గుత్తా పెట్టుబడిదారులు ఖనిజ సంపదను దోపిడీ చేయడానికి, అనేక ప్రయత్నాలను చేస్తున్న, వారి కుట్రలను, కుయుక్తులను, న్యూడెమోక్రసీ ఎప్పటికప్పుడు బట్టబయలు చేస్తూ అలుపెరగని పోరు సలుపుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కక్షగట్టి బూటకపు ఎన్కౌంటర్ల పేరిట ఎంతో మంది విప్లవకారులను కాల్చి చంపిందని గుర్తుచేస్తూ, న్యూడెమోక్రసీ త్యాగాలు చేస్తూ, అనేక విజయాలను ప్రజలకి సాధించి పెట్టడంలో ముందు వరుసలో ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను హిందూ మతోన్మాదం పాసిజం పేరుతో పెచ్చరెలుతున్న ప్రభుత్వ దివాళకొరుతనాన్ని ప్రజలు ప్రతిఘటించాలని పిలుపు నిచ్చారు. విప్లవ పార్టీల పేరుతో, సరికొత్త రివిజినిస్టు ఆలోచనలతో, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న, పార్టీలను, ప్రజలు తిరస్కరించాలని, సరైనటువంటి విప్లవ పంథాలో ప్రయాణిస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ని అనుసరిస్తూ, దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఉప్పరబోయిన రాంమ్మూర్తి, కందగట్ల సురేందర్, పి ఓ డబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు మలుగూరి సుగుణ, జిల్లా నాయకురాలు వీరమల్ల ఉమతో పాటు కొత్తగా పార్టీ లో చేరిన మాడి గణేష్, మాడి సురేష్, తాటి అడమయ్య, మాడి చుక్కారావు, సోయం అడమయ్య, సోడే లక్ష్మయ్య, తాటి జ్యోతి, మాడి భీమయ్య, సోయం లక్ష్మి, వేముల హారతి, మడకం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఇద్దరు రిటైర్డ్ ఏఎస్సైలను సత్కరించిన

# ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్సైలు శ్యామ్ సుందర్ రావు, శ్రీనివాసరావు ను సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. చుంచుపల్లి పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న శ్యామ్ సుందర్ రావు భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాసరావు పదవీ విరమణ పొందారు గత 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ఇద్దరు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు.పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులు పోలీసు శాఖలో తమ అనుభవాలను ఎస్పీ తో పంచుకున్నారు. అనంతరం జిల్లా పోలీసు శాఖలో అందించిన సేవలకు గాను ఎస్పీ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు ఏసోబు, తదితరులు పాల్గొన్నారు.





## రైతు దీక్షలో పొంగులేటి సుధాకర్ రెడ్డి, నున్నా రవికుమార్





**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 30** రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ లో తలపెట్టిన రైతు దీక్ష లో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు తమిళనాడు మరియు కర్ణాటక రాష్ట్రాల సహా పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు, కౌలు రైతులకు, రైతు కూలీలకు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చకుండా మీనమేషాలు లెక్కబెడుతూ కాలం వెళ్లదీస్తున్నారని ఇటీవల సంభవించిన అకాల వర్షాలు వల్ల సంభవించిన వరదలకు ఖమ్మం జిల్లా రైతాంగంకు తీవ్ర నష్టం వాటిలిందని వారిని ఆదుకోవడంలో జిల్లాలో ఉన్నటువంటి ముగ్గురు మంత్రులు వైఫల్యం చెందారని ఇల్లు మరియు సామానులు కోల్పోయిన నిరుపేదలకు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి నష్టపరిహారం అందలేదని అన్నారు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చెయ్యడం లేదని ఆరోపించారు. ధర్నా కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేరు అసెంబ్లీ అభ్యర్థి నున్నా రవికుమార్, మధిర అసెంబ్లీ అభ్యర్థి %డ% ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయరాజు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నున్నా రవి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల వ్యతిరేక పరిపాలన కొనసాగుతుందని ఆయన ఆరోపించారు.

## వరద బాధితులకు జనహిత ఫౌండేషన్ వితరణ

**పాల్వంచ సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ పట్టణం లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఒడ్డుగూడెంలో నివసిస్తున్న ఇరువురి గృహాలు పూర్తి గా కూలి పోయి దిక్కు తోచని పరిస్థితి లో ఉన్న ఆ కుటుంబాలకు పాల్వంచ లోని జనహిత ఫౌండేషన్ తన చేయూత ను అందించింది. వర్ష భాదితులైన నాగమణి కుటుంబం టీ అమ్ముకుంటుండగా, సలీమా కుటుంబం రిక్షా కార్మికులు వీ రికి పాల్వంచ జనహిత ఫౌండేషన్ తరపున సోమవారం 50 కేజీ ల బియ్యం, ఆరు వేల రూపాయిలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జనహిత ఫౌండేషన్ భాద్యులు పాల్గొన్నారు.






## పేద ప్రజలకు వందేళ్లుగా ఎర్ర జెండానే

# భరోసాగా నిలుస్తోంది

- ఉమ్మడి ఉల్వనూర్ పంచాయతీ నుంచి 100 కుటుంబాలు సిపిఐలో చేరిక
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- గ్రామాల్లో కనీస మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి







**పాల్వంచ సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** కార్మికులకు, కర్షకులకు, పేదవర్గాల ఎర్ర జెండానే భరోసాగా నిలుస్తోందని, వందేళ్లుగా ప్రజలపక్షం వహిస్తూ బలమైన రాజకీయ శక్తిగా సిపిఐ నిలబడిందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. మండల పరిధిలోని ఉమ్మడి ఉల్వనూర్ గ్రామపంచాయతి పరిధిలోని ఉల్వనూర్ ఎస్సీ కాలనీ, నరసింహసాగర్ ప్రాంతాలలో సోమవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశం సందర్భంగా ఉల్వనూర్ ఎస్సీ కాలనీ శెట్టి ప్రసాద్, అమృతారావు, మెరుగు రాయలమ్మ, సుగుణ, నరసింహసాగర్ వజ్జా వాసు కాలం ఎర్రయ్య నరసింహారావు, రమణమ్మ, కోరం లక్ష్మి తదితరుల నేతృత్వంలో వివిధ గ్రామాల నుంచి 100 కుటుంబాలు కూనంనేని, సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ గడిచిన తొమ్మిది నెలల కాలంలో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధి లక్ష్యంతో అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. ప్రజలు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి శాశ్వత పరిష్కారంకోసం కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రజల మౌలిక అవసరాలైన త్రాగు నీరు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం, మెరుగైన ప్రభుత్వ వైద్యం కల్పించేందుకు ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇప్పటికే గెలుపుఫలాలు ప్రజల దరిచేర్చామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామన్నారు.

పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు ప్రజాసంఘాల్లో బాధ్యతలు చేపట్టి పార్టీ విస్తరణకు కృషిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డీ సుధాకర్, నాయకులు ఇట్టి వెంకట్రావు, మన్నెం వెంకన్న, శనగరపు శ్రీనివాస్ రావు, కోటి నాగేశ్వరరావు, వేములపల్లి శ్రీను, మాజీ ఎంపీటీసీ దారా శ్రీను, వైఎస్ గిరి, జకరయ్య, సత్యనారాయణ, అప్పారావు, లాల్ పాషా, ఆదినారాయణ, మాజీ ఎంపీటీసీ ఉంద్రాతి రవి, కసీం, వీరాస్వామి, గురుమూర్తి, నారాయణ, మాజీ సర్పంచ్ కల్తీ రమేష్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత పాటించకుంటే ఉపేక్షించేది లేదు

- విద్యానగర్ కాలనీలో రూ.67 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు శంకుస్థాపన
- పనులపై స్థానికులు దృష్టి సారించాలి
- ఎమ్మెల్యే కూనంనేని





**కొత్తగూడెం (చుంచుపల్లి), సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న సిసి రోడ్లు, డ్రైన్లు, ఇతర అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే ఉపేక్షించేదిలేదని, ఎలాంటి లోపాలున్నా అధికారులు భాద్యత వహించాల్సివుంటుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. చుంచుపల్లి మండలపరిధిలోని విద్యానగర్ కాలనీలో రూ.67 లక్షల డిఎంఎఫ్టి నిధులతో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణాలకు సోమవారం ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ డిఎంఎఫ్టి, ఎస్డీఎఫ్, ఎన్ఆర్జిఎస్ తదితర పథకాలక్రింద విడుదలైన నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనుల శరవేగంగా కొనసాగుతున్నాయని, ఇప్పటికే డెబ్బై శాతం మేర పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిఉన్న రోడ్లు, డ్రైనజీలలకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. విద్యానగర్ పరిధిలోని చింతల చెరువు అభివృద్ధికి రూ.కోటి మంజూరయ్యాయని పనులు పూర్తయితే ముంపు సమస్య తిరుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, తహసీల్దార్ ప్రసాద్, ఎంపిడివో అశోక్ కుమార్, డి ఈ సత్యనారాయణ, ఏఈ నాగేందర్, మతిన్, స్థానికులు చీకటి కార్తిక్, మాధవరావు, కృష్ణమూర్తి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ్, ప్రసాద్, రామకృష్ణ, రవి, బాబు, కృష్ణ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి పథకంలో మండలానికి 25 కోట్లు

### మంజూరైన యూనిట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె








**ములకలపల్లి సెప్టెంబర్ 30 నవభూమి:** ములకలపల్లి మండలంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ద్వారా ములకలపల్లి మండల స్వయం సహాయక బృందాలకు 25 కోట్లు కేటాయింపు.ములకలపల్లి మండలంలో గ్రామీణ ప్రాంత మహిళల అభివృద్ధి ఆర్థిక స్వాతంత్ర్యం కోసం సెర్ప్ ద్వారా 25 కోట్ల రూపాయలు కేటాయించటం జరిగింది.అందులో భాగంగా జగన్నాధపురం నర్సాపురం ములకలపల్లి పాతూరు పూసుగూడెం గ్రామాలలో అంకిత మండల సమైక్యల ద్వారా మంజూరైన యూనిట్లు పుట్టగొడుగుల పెంపకం పెరటికోళ్ల పెంపకం మహిళలకు కుట్టు మిషన్ల ట్రైనింగ్ సెంటర్ ను అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ పేదరిక నిర్మూలన లో భాగంగా మహిళల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం మండలానికి 25 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, ఈ నిధులను సద్వినియోగం చేసుకుని స్వయం సహాయక సంఘాలను అభివృద్ధి పథంలో నడుపుకుంటే తన వ్యక్తిగత నిధుల నుంచి ఒక కోటి రూపాయలు అంకిత మండల మహిళా సమైక్య సంఘానికి అదనంగా అందిస్తానని తెలిపారు. అలాగే త్వరలోనే స్వయం సహాయక బృందాలకు మరికొన్ని యూనిట్లను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈడి దాడులకు భయపడేది లేదు

**అన్నపురెడ్డిపల్లి సెప్టెంబర్ 30 నవభూమి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మీడియా సమావేశం నిర్వహించి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంట్లో వారి కుటుంబ సభ్యుల వ్యాపార సంస్థల మీద ఈడి దాడులు రాజకీయ కుట్రేనని తీర్వంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## చేపల వేటలో జాగ్రత్తలపై

# అవగాహన

◆ **ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం కమాండర్ ముఖేష్ కుమార్**

**కొత్తగూడెం (భద్రాచలం) సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** గోదావరి వరదల సమయంలో ముంపునకు గురి అయ్యే మండలాల్లోని మత్స్యకారులు గోదావరిలో చేపల వేటకు వెళ్ళినప్పుడు అకస్మాత్తుగా వరదలు పెరిగినప్పుడు తనను తాను కాపాడుకోవడమే కాక తోటి వారిని రక్షించడానికి తీసుకోవలసిన ప్రత్యేక జాగ్రత్తలపై డెమో ద్వారా ప్రత్యేక అవగాహన కల్పించడం జరిగిందని ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం కమాండర్ ముఖేష్ కుమార్ అన్నారు. సోమవారం నాడు సబ్ కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జాతీయ విపత్తుల స్పందన దళం సారధ్యంలో గోదావరి వరదల సమయంలో భద్రాచలం, దుమ్మగూడెం, బూర్గంపాడు మండలాలలోని మత్స్యకారులు మరియు రెవెన్యూ సిబ్బంది తీసుకోవలసిన జాగ్రత్తలపై, ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరదలకు ముంపునకు గురి అయ్యే మండలాలు మరియు గ్రామాలలో వరదలు ఎక్కువైనప్పుడు మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళినప్పుడు అనుకోకుండా గోదావరి వరదకు కొట్టుకు పోయేటప్పుడు అధైర్య పడకుండా లైఫ్ జాకెట్లు సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలి రావచ్చని ఆయన అన్నారు. అలాగే గ్రామాలలో వాగులు, వంకలు పొంగుతూ ఉంటాయని, వాగు దాటేటప్పుడు ముంపు ప్రాంతాల ప్రజలు ఎవరైనా తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించి వాగులు దాటాలని అన్నారు. గోదావరి వరదల సమయంలో తీసుకోవలసిన రక్షణ చర్యలపై మత్స్యకారులు డెమో ద్వారా నేర్చుకున్న అంశాలను తప్పనిసరిగా గ్రామాలలోని ప్రజలకు సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన అన్నారు. గ్రామాలలోని మనసులు కానీ, పశువులు కానీ నీటిలో కొట్టుకుపోతూ ఉంటే ప్రాణ నష్టం జరగకుండా చూడవలసిన బాధ్యత శిక్షణ తీసుకున్న మత్స్యకారులపై ఉందని మీ గ్రామంలోని ప్రజలకు తప్పనిసరిగా వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేస్తూ ఉండాలని ఆయన అన్నారు. ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురైన





ప్రజలకు సిపిఆర్ ద్వారా ప్రాణ నష్టం జరగకుండా చూడవచ్చని సిపిఆర్ సంబంధించిన అవగాహన కూడా మత్స్యకారులకు కల్పించినట్టు ఆయన అన్నారు. అనంతరం మత్స్యకారులను గోదావరిఖనికట్ట ప్రాంతంలో వరదలలో కొట్టుకుపోయిన మనుషులను ఏ విధంగా కాపాడాలో డెమో ద్వారా వివరించి ప్రాక్టికల్ గా చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఆర్ ఎఫ్ టెన్త్ బెటాలియన్ డిఎఫ్ఓలు ఇమజ్, కోటేశ్వరరావు, మంగరాజు, నరేందర్ మరియు రెవెన్యూ సిబ్బంది 50 మంది మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయిల

# ఆశయాలను సాధిద్దాం

◆ **సిపిఐ ఎంఎల్-మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు**

**పాల్వంచ సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ పట్టణ పరిధి లోని ప్రశాంత్ నగర్ కాలనీలో సోమవారం సిపిఐ ఎంఎల్-మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ ఆధ్వర్యంలో కుల నిర్మూలన సదస్సు నిర్వహించారు. పార్టీ పట్టణ నాయకుడు పగిడిపల్లి సంజీవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, పాల్వంచ మండల కార్యదర్శి పూణెం రమేష్ లు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24న "సత్యశోధక్ సమాజ్" స్థాపించి, కుల వివక్షతకు వ్యతిరేకంగా, సమ సమాజ స్థాపన కోసం పెద్ద ఎత్తున ఉద్యమాన్ని కొనసాగించారని అన్నారు. మనుధర్మ శాస్త్రం ప్రకారం ఆ కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చదువుకునే అవకాశం లేనందున జ్యోతిరావు పూలే ఎన్నో స్కూళ్లను నిర్మించి, బడుగు, బలహీన వర్గాలకు చదువు నేర్పించి, చైతన్యవంతులను చేశారన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పించి, మహిళలకు కూడా చదువు చెప్పించి, వలస ఆర్య బ్రాహ్మణ వాదుల నుండి ఎన్నో ఇబ్బందులను, దాడులను, దౌర్జన్యాలను భరించారని అన్నారు. ఆ మహనీయుల ను స్ఫూర్తిగా తీసుకొని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్ప చదువులు చదివి, భారత రాజ్యాంగాన్ని రాసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల కు అన్ని రకాల హక్కులు కల్పించారని అన్నారు. అయినప్పటికీ అగ్రవర్ణ దోపిడీదారులు ఇప్పటికీ బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీల పై దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, కంప్యూటర్ కాలమని చెప్పుకుంటున్న ఈ రోజుల్లో కూడా కులం, మతం, ప్రాంతం, బేధం పేరుతో బడుగు బలహీన వర్గాలపై అణచివేత, దోపిడి, వివక్షత కొనసాగటం దారుణమన్నారు. భారత దేశ ప్రజలంతా కులం, మతం అనే మూఢనమ్మకాలను విడనాడి, కలిసి మెలిసి ఐక్యంగా జీవించేందుకు సమాజాన్ని తెలుసు కొని చైతన్యవంతులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కే రామారావు, రాములు, ఏసోబు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమానికి సొసైటీ పాలకవర్గం కృషి

**సొసైటీ ద్వారా 591మంది రైతులకు**

**రూ.కోటి 77 లక్షల రుణమాఫీ**

**రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**





**పాల్వంచ సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండలం లోని రైతుల సంక్షేమానికి సొసైటీ పాలకవర్గం కృషి చేస్తుందని, పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ సొసైటీ జనరల్ బాడీ సమావేశం సోమవారం సంఘ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో మండలం లోని రైతులు, సొసైటీ సభ్యులు, పాలకవర్గం సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రైతులకు రుణాలు పంపిణీ, ఎం ఆర్ పి ధరలకు ఎరువులు, సబ్సిడీ పై విత్తనాలు పంపిణీ, కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు వంటి కార్యక్రమాలు చేపట్టి రైతులకు అందుబాటులో ఉంటున్నామన్నారు.పాల్వంచ సొసైటీ ద్వారా 591మంది రైతులకు కోటి 77 లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ ద్వారా పాల్వంచ సొసైటీ నుండి 591 మంది రైతులకు కోటి 77 లక్షల రూపాయలు రుణమాఫీ అయిందని కొత్వాల అన్నారు. 219 మంది రైతులకు 86 లక్షల రూపాయలు తిరిగి రుణాలు పంపిణీ చేశామన్నారు. రుణమాఫీ అయిన రైతులకు కూడా సాంకేతిక కారణాల వలన నిలిపి వేసినట్లయితే వెంటనే వ్యవసాయ శాఖాధికారిని సంప్రదించాలన్నారు. సొసైటీ ద్వారా ఏర్పాటు చేసే కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, మండల వ్యవసాయాధికారి శంభో శంకర్, డీసీసీబీ సూపర్ వైజర్ సురేష్, సొసైటీ డైరెక్టర్లు బుడగం రామమోహన్ రావు, కనగాల నారాయణ, చౌగాని పాపారావు, సామా జనార్దన్ రెడ్డి, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, బర్ల వెంకట రమణ, సీఈఓ జి లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి, లక్ష్మి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## జీసీసీ డిఎంగా సమ్మయ్య



**భద్రాచలం 30 సెప్టెంబర్ 24 నవభూమి:** భద్రాచలం ఐటిడిఏ గిరిజన సహకార సంస్థ డిఎం జిసిసి(ఎఫ్ ఏ సి )గా పొడిపే సమ్మయ్య బాధ్యతలు స్వీకరించారు. సోమవారం నర్సంపేట జిసిసి కార్యాలయంలో సీనియర్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ, భద్రాచలం డిఎంజిసిసి దావిద్ పదవి విరమణ అవుతున్నందున, జిఎం గిరిజన సహకార సంస్థ హైదరాబాద్ వారి అను ఉత్తర్వుల అనుసరించి, భద్రాచలం డి ఎం జిసిసిగా బాధ్యతలు తీసుకున్నారు. 1990 ఆగస్టులో వెంకటాపురం బ్రాంచ్ లో సేల్స్ మేనేజర్ గా ఉద్యోగంలో చేరారు , 1995లో జూనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది హైదరాబాదులో పనిచేస్తూ తిరిగి వెంకటాపురంలో సీసీపీఏ గా విధులు నిర్వహిస్తు , 2008 సంవత్సరంలో సీనియర్ అసిస్టెంట్గా పదోన్నతి పొందారు.2014లో డివిజన్ మేనేజర్ గా విధులు నిర్వహించి,2021 ఫిబ్రవరి లో జూనియర్ మేనేజర్ గా నర్సంపేటకు బదిలీపై వెళ్లారు.15 మార్చ్ 2024లో సీనియర్ మేనేజర్ గా పదోన్నతి,30 సెప్టెంబరు 24 నాడు పూర్తీ అదనపు బాధ్యతల్లో డిఎంజిసిసిగా భద్రాచలంలో విధులలో జాయిన్ అయ్యారు సమ్మయను జిసిసి మేనేజర్లు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

### 3 నుండి 12 వరకు శ్రీవారి ఆలయంలో

# శరన్నవరాత్రోత్సవలు

**వుయ్యూరు శ్రీనివాసరావు, నవభూమి ప్రతినిధి.**

ఎర్రుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 30 : తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో దసరా పండుగను పురస్కరించు కొని ఈనెల 3 తేదీ గురువారం నుండి 12వ తేదీ గురువారం దసరా వరకు ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయని ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,ఈవో కొత్తూరు జగన్మోహనరావు,ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దసరా పండుగను పురస్కరించు కొని ప్రతి సంవత్సరం వలే ఈ సంవత్సరం కూడా ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని తెలిపారు. 3తేదీ గురువారం తెల్లవారు జామున 5 గంటలకు సర్వాంగ అభిషేకం, స్వామివారికి నూతన వస్త్ర అలంకరణ,ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. సాయంత్రం నాలుగు4.30 నిమిషాలకు స్వామి వారి కోనేటి నుండి తీర్థపు బిందెను తీసుకొని వచ్చి స్వామివారు యాగశాల ప్రవేశం చేయడంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. సాయంత్రం 6:30 నిమిషాలకు స్థానిక శాసనసభ్యులు,డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,నందిని దంపతులు జ్యోతి ప్రజ్వలన చేయనున్నారని తెలిపారు. 4తేదీ శుక్రవారం అమ్మ వారిని బాలా త్రిపుర సుందరి అమ్మవారిగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని అన్నారు. 6 తేదీ ఆదివారం అమ్మవారిని అన్నపూర్ణా దేవి అలంకారం చేసి నవగ్రహ హోమము నిర్వహిస్తారని,పద్మావతి అమ్మవారి ఆలయంలో సామూహికకుంకుమార్చన కార్యక్రమం ఉంటుందన్నారు. 7 తేదీ సోమవారం అమ్మవారిని శ్రీ



మహాలక్ష్మి దేవిగా అలంకరణ చేసి శివాలయంలో ఏకాదశ రుద్రాభిషేకము,రుద్ర హోమములు నిర్వహిస్తా రని తెలిపారు. 8 తేదీ మంగళవారం అమ్మవారిని శ్రీ లలితా పరమేశ్వరి అలంకారం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి,11 గంటల నుండి మాన్య సుక్త హోమము నిర్వహిస్తారని తెలిపారు. 9వ తేదీ బుధవారం మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారిని సరస్వతి దేవి అలంకరణ చేసి సరస్వతి పూజ, చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసములు, సామూహిక చండీ హోమం నిర్వహిస్తారని తెలియ జేశారు. 10వ తేదీ గురువారం దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారిని శ్రీ దుర్గాదేవిగా అలంకరణ చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు,చండీ హోమం జరుపుతారని,11వ తేదీ శుక్రవారం మహార్నవమి సందర్భంగా మహిషాసుర మర్దని అలంకారం చేసి చండీ హోమం నిర్వహిస్తా రని,12వ తేదీ గురువారం విజయదశమి సందర్భంగా అమ్మవారిని శ్రీరాజ రాజేశ్వరి దేవిగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు,దసరా వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని వారు తెలిపారు. సాయంత్రం 5 గంటల నుండి ఆలయంలో శమీ పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి ఆలయంలో ప్రాతః కాల అర్చనలు,7 గంటల నుండి భక్తార్చనలు,విశేష పూజలు,ఆర్ధిత సేవలు,9 గంటల నుండి గోపూజ, 10 గంటల నుండి భక్త కళ్యాణం,హోమములు, సాయంత్రం 5 గంటల నుండి ప్రతిరోజు వివిధ రకాలైన వాహనసేవలతో స్వామి వారి గిరిప్రదక్షిణ కార్యక్రమాలు ఉంటాయని భక్తులు ఈ కార్యక్రమాల్లో వేలాదిగా పాల్గొని శ్రీఅలివేలు మంగ పద్మావతి శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు పొందాలన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా జరిగే చండీ హోమంలో పాల్గొను దంపతులకు ఒక్క రోజుకు 2516 రూపాయలు తొమ్మిది రోజులకు గాను 10116 రూపాయలు అన్ని ఆలయాల్లో ప్రత్యేక పుష్పాలంకరణ తోమాల చేయదలచిన భక్తులు 5116 రూపాయలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎం అనిల్,సూపర్డెంట్ కే విజయ్ కుమారి, అర్చకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పదవీ విరమణ కార్మిక సేవకు

# మరింత వెసులుబాటు

- ◆ రమణమూర్తి, ప్రసాద్ పదవీవిరమణ సభలో ఎమ్మెల్యే కూనంనేని
- ◆ శేష జీవితాన్ని కార్మిక క్షేత్రంలో గడపాలి

**కొత్తగూడెం సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** కార్మిక సంఘంలో పనిచేస్తున్న నాయకులు, ప్రతినిధులు తమ పదవి విరమణ చేయడంవల్ల కార్మికులకు మరింత సేవలు అందించేందుకు వెసులుబాటు లభిస్తుందని, దాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని మరింత సేవలు అందించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు అన్నారు. యూనియన్ కార్పొరేట్ బ్రాంచి కార్యదర్శి ఎస్ వి రమణమూర్తి పదవివిరమణ సందర్భంగా సివిల్ విభాగంలో, యూనియన్ ప్రతినిధి, సిపిఐ చుంచుపల్లి మండల నాయకులు వాసిరెడ్డి ప్రసాద్ పదవీవిరమణ సందర్భంగా సోమవారం కమ్మసత్రంలో ఏర్పాటు చేసిన పదవి విరమణ మహొత్సవ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ఉద్యోగం విరమణ చెందినప్పటికీ కార్మికక్షేత్రంలో ఉంటూ తమ సేవలను కొనసాగించాలని సూచించారు. పదవీవిరమణ అనంతరం వచ్చే డబ్బులను కార్మికులు జాగ్రత్త చేసుకోవాలని, అధికవడ్డీలకు ఆశపడి ప్రైవేటీ సంస్థలు, వ్యక్తులకు అప్పగించి నష్టపోవద్దని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ శేషజీవితాన్ని శుఖమయం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ నాయకులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు, జి వీరాస్వామి, రాంచందర్, రవీందర్, నాగయ్య, అనంతలక్ష్మి, సుధీర్, రాము, కిష్టాఫర్, వాసిరెడ్డి మురళి, సింగరేణి అధికారులు సూర్యనారాయణ, శ్రీనివాసరావు, రామకృష్ణ, రాజశేఖర్, సూర్యనారాయణ, కాంగ్రెస్, ఐఎన్టియుసి నాయకులు త్యాగరాజన్, నాగ సీతారాములు, మద్దెల శివకుమార్ పాల్గొన్నారు.



# 110 మంది క్రీడాకారులు జోనల్ లెవల్‌కి ఎంపిక









**పాల్వంచ సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** మండల పరిధి లోని కిన్నెరసాని క్రీడాల పాఠశాల లో నర్వహిస్తున్న పాల్వంచ డివిజనల్ లెవెల్ గిరిజన క్రీడలను రెండవ రోజైన సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోడిగా రామారావు, ఏఎస్ఓ కొమరం వెంకటనారాయణ  ప్రారంభించారు. బాలుర పాఠశాలలు, క్రీడా పాఠశాల కిన్నెరసాని, ఏ హెచ్ ఎస్ రేగళ్ల తండా, ఏ హెచ్ ఎస్ పాల్వంచ, ఏ హెచ్ ఎస్ సర్వారం, నాలుగు బాలుర పాఠశాల నుండి సుమారుగా 141 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరి లో వాలీబాల్, కబడ్డీ, ఖో -ఖో, అథ్లెటిక్స్, టెన్నికాయిట్, క్యారం, చెస్, క్రీడలలోమంచి ప్రతిభ కనబరిచిన110 మంది క్రీడాకారులు జోనల్ లెవల్ కి ఎంపిచేశారు. ఈ క్రీడా ఎంపికలలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎస్ బాలసుబ్రమణ్యం, పి డి కే నర్సయ్య, పిడి బి సైదులు, పిడి జి రమేష్, పిడి ఐ గోపాల్ రావు, పిడి జి రవి, పిఈటి డి అంజయ్య, పిఈటి సావిత్రి, పీఈటి ఎం రాంబాబు పిఈటి బి నాగమణి, పిఈటి సదర్ లాల్, పిఈటి, కోచెస్ జి వాసు, జి ప్రసాదు, సందీప్ మండల్, క్రీడా ఎంపికలలో పాల్గొన్నారు.

# కారులో రవాణా అవుతున్న 138 కిలోల గంజాయి స్వాధీనం

## ఒకరి అరెస్ట్

**కొత్తగూడెం(భద్రాచలం) సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం ఆర్టిఏ చెక్పోస్ట్ వద్ద ఖమ్మం  ఎన్ఫోర్స్మెంట్ టీం  వాహన తనిఖీలలో ఒరిస్సాలోని మల్కాన్గిరి నుండి భద్రాచలం, హైదరాబాద్ మీదుగా ముంబైకి కారులో తరలిస్తున్న 138 కేజీల ఎండు గంజాయి, ఒక సెల్ ఫోన్ స్వాధినం చేసుకుని మ, మహమ్మద్ ఫరీక్ ను అరెస్ట్ చేశారు. ఈ తనిఖీలను అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ కే. తిరుపతి  ఆధ్వర్యంలో, సీఐ శ్రీనివాస్,  హెడ్ కానిస్టేబుల్ కరీం, బాలు, కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్, హరీష్, హనుమంతరావు, విజయ్ పాల్గొనడం జరిగింది. కేసు తదుపరి విచారణ నిమిత్తం భద్రాచలం ఎస్ హెచ్ ఓ ట్రాన్స్ఫర్ చేశారు.



# 15 కేజీల నీటి గడ్డలను కడుపులో నుంచి ఆపరేషన్ చేసి తొలగింపు

## ఆపరేషన్ చేసిన నిఖిత హాస్పిటల్ అధినేత, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**కొత్తగూడెం (భద్రాచలం ) సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం నిఖిత హాస్పిటల్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం, జగ్గవరం గ్రామానికి చెందిన కుంజ రత్తమ్మ , 51 సంవత్సరాలు తీవ్రమైన కడుపునొప్పితో ఇబ్బంది పడుతూ నిఖిత హాస్పిటల్లో జాయిన్ అయ్యారు.స్కానింగ్ చేస్తే 15 కేజీల నీటి గడ్డలు ఉన్నాయని ఆపరేషన్ చేసి వాటిని తొలగించాలని చెప్పారు. వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు కి విషయం తెలియజేయగా డాక్టర్  ఆపరేషన్ చేసి 15 కేజీల నీటి గడ్డలను గంటన్నర సమయం కేటాయించి ప్రాణానికి ఎటువంటి ప్రమాదం జరగకుండా వాటిని బయటికి తీశారు. వెంటనే స్పందించి ఆపరేషన్ చేసి తొలగించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి, హాస్పిటల్ సిబ్బంది కి రత్నమ్మ  కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి  ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్అధ్యక్ష ఎన్నికల్లో ఎస్.కె హుస్సేన్ విజయం

**తల్లాడ, నవభూమి, సెప్టెంబర్ 30:** తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ అధ్యక్ష ఎన్నికలు రసవత్తరంగా జరిగిన పోటీలో తన ప్రత్యర్థి పైన 254 ఓట్లతో అత్యధిక మెజార్టీతో రెండోసారి గెలుపొంది. విజయ ఢంకా మోగించి ఖమ్మం కంచుకోట ముద్దుబిడ్డ అందరివాడు ఫోటోగ్రాఫర్ల ఒక ఆరాధ్య దేవుడు కుటుంబ భరోసా సృష్టికర్త అన్నా అంటే నేనున్నాననే వ్యక్తి. అందర్నీ కలుపుకుపోయే మనస్తత్వం కల ఒక మంచి మనిషి. రెండోసారి స్టేట్ ప్రెసిడెంట్ గా గెలవడం ఇది ఒక ఫోటోగ్రాఫర్ల గెలుపుగా ఫోటో అండి వీడియో గ్రాఫర్స్ అభివర్ణించారు





# యూనివర్సిటీ మహిళా కళాశాలలో తెలంగాణ పూల పండుగ బతుకమ్మ సంబరాలు



**హన్మకొండ సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** యూనివర్సిటీ మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు కన్నుల పండుగగా జరిగింది. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ పాటలు పాడి కోలాటం ఆడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బతుకమ్మ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ జి మధు శ్రీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కే కవిత, కళాశాల అధ్యాపకులు డాక్టర్ కే భాగ్యలక్ష్మి, డాక్టర్ ఏ రవీందర్, డాక్టర్ జోత్స్న, అన్నపూర్ణ, డాక్టర్ సుజాత, డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ కవిత డాక్టర్ రాజేందర్, డాక్టర్ విజయ, డాక్టర్ జి కవిత, డాక్టర్ సంధ్య, బోధ నేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ పోలీస్ అధికారి తిరుపతి రావుకు సన్మానం



**జూలూరుపాడు, సెప్టెంబర్ 30 (నవభూమి)** జూలూరుపాడు పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వర్తిస్తున్న బి తిరుపతిరావు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను గత వారంలో “బెస్ట్ ఎంక్వయిరీ ఆఫీసర్” గా రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఏఎస్ఐ తిరుపతిరావు ను ప్రత్యేకంగా అభినందించారు.శాలువా కప్పి జ్ఞాపిక ప్రశంసాపత్రం అందించారు.యస్ పి మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన విధులను బాధ్యతతో,నిబద్ధతతో నిర్వర్తిస్తే ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు.అందుకు ఉదాహరణే తిరుపతి రావు అన్నారు.రాష్ట్ర స్థాయి లో భద్రాద్రి జిల్లా నుండి జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న తిరుపతి రావు ఎన్నిక పట్ల హర్షం వ్యక్తమవుతోంది.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రెహమాన్,జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి,ఎస్సై రాణాప్రతాప్ పాల్గొన్నారు.

# రెండవ వర్ధంతి సందర్భంగా కుర్చీల వితరణ



**రుద్రంపూర్ సెప్టెంబర్ 30 నవ భూమి:** వట్టి కొండ రజనీకుమారి రెండవ వర్ధంతి సందర్భంగా, వారి జ్ఞాపకార్థం ఈరోజు రుద్రంపూర్ స్టడీ రూమ్‌కి కుర్చీల వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రజనీకుమారి గారి భర్త పట్టికొండ మల్లికార్జున్, కుమారుడు చైతన్య, కోడలు శ్రీలత, మరుదులు శ్రీనివాసరావు, రామారావు కలిసి నిర్వహించారు. విద్యార్థుల కోసం స్టడీ రూమ్‌లో ఉపయోగించే కుర్చీలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ చుంచుపల్లి మండల సెక్రటరీ వాసిరెడ్డి మురళి, ఏఐటీయూసీ సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, ఏఐటీయూసీ సెంట్రల్ ఆర్గనైజ్ సెక్రటరీ గనిగల వీరస్వామి, ఏటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ రమణ మూర్తి, సిపిఐ పార్టీ రుద్రంపూర్ కార్యదర్శి తోట సంతోష్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు రామచందర్, కత్తెర మురళి, నవీన్, మరియు స్టడీ రూమ్ విద్యార్థులు శివ కుమార్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులకు ఈ విరాళం ఉపయోగకరంగా ఉంటుందని, రజనీకుమారి గారి జ్ఞాపకాన్ని సజీవంగా ఉంచడానికి ఈ కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని హాజరైన నాయకులు కొనియాడారు.